www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 22 | గురువారం | 26, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి




- జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి
- పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి
- పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి
- పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను మిగతా 2లో..




## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి
- యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మిగతా 2లో..



## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ మిగతా 2లో..

## మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

- కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం
- ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా
- ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

న్యూఢిల్లీ,జూన్25(వార్త వేదిక సూర్య): హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక



పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించకపోవడం తెలంగాణకు మిగతా 2లో..




## మూడు నెలల్లో.. పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి


- స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి
- మూడు నెలల్లో ఎన్నికల నిర్వహణ పూర్తి చేయండి
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం
- 90 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా మిగతా 2లో..

## అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

- కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్
- స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం


న్యూఢిల్లీ,జూన్25(వార్త వేదిక సూర్య): భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శు



భాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి మిగతా 2లో..

## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

- ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు
- బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్



న్యూఢిల్లీ,జూన్25(వార్త వేదిక సూర్య): తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం మిగతా 2లో..



## చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం

- ఈ నెల 30న ప్రజాభవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మెడిగడ్డ,అన్నారం,సిందిళ్ళ బ్యారేజి ల పునరుద్ధరణకు ఎన్.డి.ఎస్.ఏ కన్సల్టెంట్ గా వ్యవహరిస్తుంది
- సత్వరమే నాగార్జున సాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు
- నీటిపారుదల శాఖాలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్
- ఆధుని సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ
- రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులు
- టన్నేల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు
- అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నేల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మొహారా జులైలో చేరిక
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్లను చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణా రైతాంగం ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమని ఆయన తేల్చిచెప్పారు

ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణా ప్రాంత ప్రయోజనాలు ఏ విధంగా దెబ్బ తింటాయో, నష్టం ఎలా వాటిల్లుతుందో నన్న అంశంలో బలమైన వాదనలు వినిపించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరిస్తామన్నారు. బుధవారం మధ్యాహ్నం ఎర్రమంజిల్ కాలనీ లోని నీటిపారుదల శాఖా మిగతా 2లో..

## నేటి నుంచి నగరంలో బోనాల సందడి


- తొలిబోనం గోల్కొండతో ప్రారంభం
- నెలరోజుల పాటు బోనాల జాతర

హైదరాబాద్,జూన్25(వార్త వేదిక సూర్య): నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ మిగతా 2లో..



## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి
- సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



సిద్ధిపేట,జూన్25(వార్త వేదిక సూర్య): బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తామని టోనీ తెలియజేశారు. ఈ ప్రక్రియకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ఇండియా భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ బ్లెయిర్ తెలిపారు.

## మెట్రో విస్తరణపై
# కేంద్రం నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

## సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు.

కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు

## విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు.

పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని, సోలార్ కిచెన్ల ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు.

పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చుని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ కులగణనలో 90 శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి, నిజమైన బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల భూములను వెనక్కి అడుగుతున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని అమ్మాలని భావిస్తుందా అని నిలదీశారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వం భూముల అమ్మకాన్ని మానుకోవాలని హితవు పలికారు. తెలంగాణ భూముల అమ్మకాన్ని అడ్డుకొని తీరుతామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హెచ్చరించారు. బీసీ కులగణన హైదరాబాద్‌లో జరగలేదని రేవంత్ ప్రభుత్వం చెబుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే పరిశీలిస్తుందని సూచించారు. కాళేశ్వరం కమిషన్ సీరియల్‌గా నడుస్తోందని ఆరోపించారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర పూర్తి అయిందని గుర్తుచేశారు. ఫోన్ ట్యాపింగ్ తాను బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్నప్పటి నుంచి జరిగి ఉండొచ్చని.. తాను అప్పుడు పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఫార్ములా ఈ రేసు, ఫోన్ ట్యాపింగ్ కేసులు ఏడాది కాలం నుంచి సాగదీస్తున్నారని విమర్శించారు. అసలు ఈ కేసులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఈ ఫార్ములా రేస్ కేసులను సీబీఐ లాంటి దర్యాప్తు సంస్థలకు ఇవ్వాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు.

# అంతరిక్షంలోకి శుభాంశు శుక్లా

(మొదటి పేజీ తరువాయి)

స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు. శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఓ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ -టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది. శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయ పౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ -4 మిషన్లో భాగంగా ఎ÷-లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ -9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్ప్రాగ్రాన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ -9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పెస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్-4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన, విజయవంతమైన ప్రయాణంకోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు.ఎఎక్స్ ? సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది.మిశన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్ -21, మిగ్ -29, డోర్నియర్, ఎఎన్- 32, సుఖోయ్ -30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగాన్ అంతరిక్ష నౌక పైలట్‌గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షుక్స్ అని వ్యవహరిస్తారు.శుక్లాతో పాటు ఎఎక్స్- 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్.అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ్ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ( మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

## బనకచర్ల గురించి మాట్లాడే అర్హత
# కాంగ్రెస్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలిసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

## నేటి నుంచి నగరంలో
# బోనాల సందడి

(మొదటి పేజీ తరువాయి)

బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంబిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

# చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర కార్యాలయంలో నీటిపారుదల శాఖా ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు

నీటిపారుదల శాఖా ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,ఇ.ఎన్.సి మహమ్మద్ అంజత్ హుస్సేన్, ఇ. ఎన్.సి ఓ & యం డిప్యూటీ ఇ. ఎన్.సి శ్రీనివాస్ లతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్ట్‌తో తెలంగాణా కు సంభవించనున్న ముప్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలసి ఈ నెల 19 న కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్ పాటిల్‌కు సవివరంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఇచ్చామన్నారు.బంకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీ-ఫిజిబిలిటీని నివేదికను ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదించవద్దని తేల్చిచెప్పామన్నారు.

ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణా రాష్ట్ర నీటి కేటాయింపులపై ప్రభావం చూపుతుందని దానిని దృష్టిలో పెట్టుకుని నివేదికను తిరస్కరించాలని కోరామన్నారు.అందుకు స్పందించిన కేంద్ర మంత్రి పాటిల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన నివేదికను ఆమోదించ లేదని,త్వరలోనే అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఆయన వివరించారు. పదేళ్ల బి.ఆర్.యస్ పాలనలో పుట్టుకొచ్చిన గోదావరి-బంకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణా ప్రయోజనాలకు జరిగే నష్టం పై ఈ నెల 30 న ప్రజాభవన్ లో మధ్యాహ్నం 3 గంటలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను ఏర్పాటు చేశామన్నారు. టన్నెల్ నిర్మాణాలలో అపారమైన అనుభవం కలిగిన సుప్రసిద్ధ సైనికాదికారు లిద్దరిని నీటిపారుదల శాఖలోకి తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఇటీవల రోహ్తాంగ్,జోజిలా టన్నెల్ నిర్మాణంలో పనిచేసిన ఇద్దరు అధికారులను వినియోగించుకునేందుకు నీటిపారుదల శాఖా కసరత్తు చేస్తుందన్నారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్-చీఫ్ గా పనిచేసిన జనరల్ హార్పల్ సింగ్ ను తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖకు సలహా దారుడిగా ఉండమని అహ్వానించామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు గడించిన టన్నెల్ టెక్నాలజీ నిపుణులు కర్నల్ పరిక్షిత్ మెహ్రా ఈ జులైలో రాష్ట్ర నీటిపారుదల శాఖలో చేరనున్నారని ఆయన పేర్కొన్నారు

మేడిగడ్డ ,అన్నారం,సిందిళ్ళ బ్యారేజి లపై ఎన్.డి.ఎస్.ఏ ఇచ్చిన నివేదికలపై సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ధరణ పనులకై ఎన్.డి.ఎస్.ఏ డిజైన్ కన్సల్టెంట్ గా వ్యహారిస్తుందన్నారు.ఎన్.డి.ఎస్ ఏ ఇచ్చిన ఆదేశాలను సత్వరమే అమలులోకి తీసుకు రావాలని ఆయన అధికారులను ఆదేశించారు

పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుగా ప్రతివారం సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు నివేదికను సమర్పించాలన్నారు.కేంద్ర జలసంఘం సూచనలకు అనుగుణంగా పనులను వేగవంతం చేయాలన్నారు. డిండి ప్రాజెక్ట్ పై ఆయన మాట్లాడుతూ భూసేకరణ విషయమై సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించాలన్నారు

శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్.ఎల్.బి.సి)పనుల పురోగతి పై సమీక్షించిన ఆయన పునరుద్ధరణ పనుల కోసమై అంతర్జాతీయ స్థాయి ఏజెన్సీలతో చర్చించి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నామన్నారు

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పునరుద్ధరణ పనులు చేపట్టే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందుకు పోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదే సమయంలో నీటిపారుదల శాఖలో పెండింగ్ లో ఉన్న పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయాలని,బదిలీల తంతును వెంటనే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

ప్రధాన ప్రాజెక్టులలో పూడిక తీత పనులపై ఆయన స్పందిస్తూ అనేక జలాశయాలు పూడికతో పూడి పోయి ఉన్నందున 20 నుండి 25 శాతం మేర నీటిసామర్థ్యం తగ్గిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాగార్జునసాగర్, నిజాంసాగర్ తదితర ప్రాజెక్టుల పూడిక తీత పనులపై ఆయన అడిగి తెలుసుకున్నారు

ప్రత్యేకంగా నాగార్జునసాగర్ పూడిక తీత పనులను సత్వరం ప్రారంభించాలన్నారు.ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సమాచారం అందించాలని అధికారులను సూచించారు. దేవాదుల ప్రాజెక్టు మూడో దశ పనుల పురోగతితో పాటు సీతారామ ప్రాజెక్టుకు ప్రస్తుతం కేటాయించిన నిధుల పరిమితులకు లోబడి అదనపు ప్యాకేజి లను రూపొందించే అంశలపై అధికారులు దృష్టి సారించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## మూడు నెలల్లో .. పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన పక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరుస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగించాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్

ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల పక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల పక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. పక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున...

ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.



## కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'

న్యూఢిల్లీ,జూన్25 (వార్త వేదిక సూర్య): ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసిన బీజేపీ నేతలు

**సికింద్రాబాద్, జూన్ 25(వార్త వేదిక సూర్య):** మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ బీజేపీ సీనియర్ నేతలు మెట్టు నరేందర్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బుధవారం మల్కాజగిరి ఎంపి ఈటల రాజేందర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపి ఈటల రాజేందర్ ఆయనను శాలువతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ....మరి ఇంకా ఎన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు అలాగే ఆ యొక్క భగవంతుని ఆశీస్సులు మీకు ఎల్లపుడూ ఉండాలని కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులు పాల్గొన్నారు

## బోనాలు వేడుకలకు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు ఆహ్వానం

**సికింద్రాబాద్, జూన్ 25(వార్త వేదిక సూర్య):** నగరంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఆషాడ మాస బోనాలు వేడుకల్లో పాల్గొనాలని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్ ను ప్రభుత్వ దేవాదాయ శాఖ అధికారులు



ఆహ్వానించారు. ఈ మేరకు దేవాదాయ శాఖకు చెందిన అధికారి రాజేష్ తో పాటు అధికారుల బృందం పద్మారావు గౌడ్ ను మోండా మార్కెట్ లోని ఆయన నివాసంలో కలుసుకొని గోల్కొండ, ఉజ్జయిని మహంకాళి, బాల్కంపేట్ బోనాలు వేడుకల ఆహ్వాన పత్రికలను పద్మారావు గౌడ్ కు అందించారు.

## మోండా మార్కెట్‌లో పబ్లిక్ టాయిలెట్ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, జూన్ 25(వార్త వేదిక సూర్య):** మోండా మార్కెట్ డివిజన్ మారుతివీధి పలు ప్రాంతాల్లో పబ్లిక్ టాయిలెట్ పునరుద్ధరణ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం అక్కడ ఉన్న వీధి వ్యాపారులు



మరియు దుకాణదారులతో సంభాషించారు. అదేవిధంగా 50 సంవత్సరాల క్రితం నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ పునరుద్ధరణ పనులను తక్షణమే చేపట్టిన సందర్భంగా అక్కడ ఉన్న బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... మీకు ఎ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్,గణేష్ , రాహుల్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు

## నిరుపేద కుటుంబానికి దాతల చేయూత

**తొర్రూర్, జూన్ 25(వార్త వేదిక సూర్య):** తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మాచర్ల కిరణ్ కుమార్ గౌడ్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఉన్నట్టుండి ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ బారిన పడి ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నాడు. అతనికి భార్య మరియు ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారు. వారి కుటుంబ దినస్థితిని చూసి చలించిన దాతలు



ముందుకొచ్చారు. దాతలు అందించిన రూ. 45,000 సహాయాన్ని బుధవారం దాతల సమక్షంలో బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ... ఆటో నడుపుతూ వచ్చే సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తున్న తరుణంలో మాయదారి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో కుటుంబం దయనీయ స్థితిలో ఉందన్నారు. మీ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకొచ్చి ఆ నిరుపేద కుటుంబానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాతలు తదితరులు పాల్గొన్నారు.

# బాబుల్ రెడ్డి నగర్ శ్రీ పోచమ్మ దేవాలయంలో నిరాటంకంగా అన్నదాన సేవ: 19 నెలలుగా కొనసాగుతున్న పుణ్యకార్యం

**మైలర్‌దేవ్‌పల్లి 25 జూన్ ( వార్త వేదిక సూర్య):** " అన్నదానం పరబ్రహ్మ స్వరూపం" అని బాబుల్ రెడ్డి నగర్‌లోని శ్రీ పోచమ్మ దేవాలయ అన్న వితరణ కమిటీ ప్రతినిధులు ఉద్ఘాటించారు. ప్రతి నెలా అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న వితరణ కార్యక్రమం చేపడుతున్నామని కమిటీ సభ్యులు తెలిపారు. గత 19 నెలలుగా ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా అన్న వితరణ కమిటీ ప్రతినిధులు భక్తులనుద్దేశించి మాట్లాడుతూ, పుణ్య కార్యాలలో అన్నదానం ప్రథమ స్థానంలో నిలుస్తుందని తెలియజేశారు. మహాభారతంలో దాతశ్రేష్ఠుడైన కర్ణుడి వృత్తాంతాన్ని ఉదహరిస్తూ, అన్నదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. యుద్ధ వీరుడైన కర్ణుడు బంగారం, వాహనాలు, భూములు, దుస్తులు వంటివి దానం చేసినప్పటికీ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టే అవకాశం లభించలేదని గుర్తు చేశారు.



మరణానంతరం స్వర్గంలోకి వెళ్ళినప్పుడు దేవతలు అన్నపానాలు సమర్పించగా, తాను జీవితంలో అన్నం దానం చేయలేదని, అందువల్ల వాటిని స్వీకరించలేనని కర్ణుడు తిరస్కరించిన ఘటనను వారు గుర్తు చేశారు. ఈ ఉదాహరణను స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి నెలా అమావాస్య, పౌర్ణమి వంటి పవిత్ర దినాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడమే దేవాలయ ధర్మంగా భావిస్తున్నామని కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, స్వచ్ఛంద సేవా సంఘాలు చురుకుగా పాల్గొని దాదాపు 500 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పూజారులు భక్తులను ఆశీర్వదించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ఎస్. వెంకటేష్, కిష్టప్ప, లక్ష్మణ్, వెంకటేష్, నోముల శ్యాం యాదవ్, ఆవుల శంకర్, మల్లేష్, శేఖర్, శ్రీశైలం, ఉదయ్ కుమార్, రాఘు తదితరులు పాల్గొన్నారు.





### బీజేపీ మైలర్‌దేవ్‌పల్లి డివిజన్-1 అధ్యక్షులు గోద పాండుయాదవ్ ఆధ్వర్యంలో

# ఘనంగా వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమం

**ప్రతి ఒక్కరు కనీసం ఒక్కొక్క మొక్క నాటి దానిని పెంచాలన్న బలమైన సంకల్పం ఉండాలి. జిల్లా అధ్యక్షులు పతంగి రాజభూపాల్ గౌడ్**

**మైలర్‌దేవ్‌పల్లి, 25 జూన్ (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వికసిత్ భారత్ అమృతకాలం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మైలర్ దేవ్ పల్లి డివిజన్-1 అధ్యక్షులు గోద పాండు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రేమవతి పేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పతంగి రాజభూపాల్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పొన్నేమోని మల్లేశ్ యాదవ్ హాజరై మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పతంగి రాజభూపాల్ గౌడ్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కలు మనకు ఆక్సిజన్ కలిగించే జీవనాధారాలు. ప్రతి ఒక్కరు కనీసం ఒక్కొక్క మొక్క నాటి దానిని పెంచాలన్న బలమైన సంకల్పం ఉండాలన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో పచ్చదనం పెంపొందించే విషయంలో ప్రజల్లో చైతన్యం కలుగుతుందన్ని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు శ్రీధర్ . కొమురన్న చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నార గూడెం మల్లారెడ్డి . జోగి రవి .ఆడికే రాజు . బొమ్మ రాజు నర్సింహా . వెంకట రమణ గుప్తా సంతు గౌడ్ విజయ్ కుమార్.సురేష్ ముదిరాజ్ సుధాకర్. నరోత్తం రెడ్డి. రఘు ముదిరాజ్. భవాని దాస్.ఎడ్లకాడి రవి.రామా రావు. కిరణ్.యాదగిరి. వినయ్.నర్సింహా.పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కమిషనర్‌కు సన్మానం

**తొర్రూర్, జూన్ 25(వార్త వేదిక సూర్య):** తొర్రూర్ మున్సిపల్ కమిషనర్‌కి శాంతి కుమార్‌కు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఆత్మీయ సత్కారం వీడ్కోలు పలికారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్‌ను ఏ ఈ రంజిత్. టౌన్ ప్లానింగ్ అధికారి. మేనేజర్. కట్ట స్వామి. వార్డ్ ఆఫీసర్లు ఆత్మీయంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఏ రంజిత్ మాట్లాడుతూ వచ్చిన అనతి కాలంలోనే తొర్రూరు పట్టణ అభివృద్ధికి ఎనలేని కృషి చేశాడని త్వరలో ప్రాంతా అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజల మన్ననలు పొందాడని కొనియాడారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు సహజమని నాకు ఇప్పటివరకు సహకరించిన ఉద్యోగస్తులు అందరికీ నాయక ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వచ్చే అధికారుల పట్ల కూడా ఇదేవిధంగా సహాయ సహకారాలు అందించి తొర్రూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని ప్రగతి పదంలో నడిపించేలా క్రింది స్థాయి ఉద్యోగుల పాత్ర ఎంతో



అవసరమని అన్నారు. నాకు సహకరించిన ప్రతి చిరుద్యోగికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. హెల్త్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న రాజు నేను ఒకేసారి బదిలీ కావడం లోటయినా కూడా వచ్చే ఉద్యోగులందరికీ ఇలానే సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సమర?నం సానిటరీ ఇనస్పెక్టర్ దేవేందర్ వార్డ్ ఆఫీసర్లు ప్రభాకర్, కనకరాజు,కిరణ్, ప్రభాకర్, రాంబాయి,లావణ్య, ఉపేంద్ర,రేణుక,రాము, మీనేశ్వ,పవన్ కళ్యాణ్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మైలార్‌దేవ్‌పల్లిలో విషాదం... ఆడుకుంటూ బావిలో పడిన ఐదేళ్ల బాలుడు మృతి



**మైలర్‌దేవ్‌పల్లి, జూన్ 25(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ హద్దులో విషాదకర సంఘటన చోటుచేసుకుంది. జూన్ 24, 2025న మధ్యాహ్నం 12 గంటల సమయంలో మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతంలోని ఆర్‌జీకే పింక్ బిల్డింగ్ సమీపంలో ఉన్న పరిత్యక్త వ్యవసాయ బావిలో ఐదేళ్ల ప్రిన్స్‌కుమార్ అనే బాలుడుప్రమాదవశాత్తు పడిపోయాడు. అతడుమరో బాలుడు రాజ్ కుమార్ (03)తో కలిసి ఆడుకుంటుండగా ఈ ఘటన జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్‌ఫోర్స్ (డిఆర్ హెఫ్), మరియు అగ్నిమాపక సిబ్బంది సంఘ టనా స్థలానికి చేరుకొని బాలుని గాలింపు చర్యలు చేపట్టారు. అనేక గంటల శ్రమ అనంతరం, రాత్రి 1 గంట సమయంలో బాలుడి మృత దేహాన్ని బావిలో నుంచి వెలికితీశారు. ఈ ఘట నపై బాలుని తండ్రి చంద్ర కుమార్ ఫిర్యాదు మేరకు మైలార్ దేవ్‌పల్లి పోలీసులు మృతిచెందిన బాలుడిపై మునిగిపోయిన కేసుగా నమోదు చేశారు. అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు.

## రైతు నేస్తం.. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**మహేశ్వరం, జూన్ 25(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,ఆదేశాల మేరకు. మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారు గళ్ళ లాజర్ ఆధ్వ



ర్యంలో రైతు భరోసా సంబరాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య. కాంగ్రెస్ శ్రేణులు రైతులతో కలిసి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు, వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతు భరోసాని కొండలకు, బండలకు, గుట్టలకు, పుట్టలకు, రైతు బందు వేసింది, కానీ ప్రజా ప్రభుత్వం నేడు నిజమైన సన్నకారు రైతంగానికి గత ప్రభుత్వం మోపి పోయిన అప్పుల భారాన్ని ఒకవైపు మోస్తూనే రైతు కండ్లల్లో ఆనందాన్ని నింపాలని చెప్పింది చెప్పినట్టుగా ఎకరానికి 6 వేళ చొప్పున 9 రోజుల్లో 9 వేళ కోట్లు రూపాయలను ఒక కోటి 49 లక్షల 39 వేళ 111 ఎకరాలకు రైతు భరోసా వేసిన రైతు సంక్షేమ రథ సారధి రేవంత్ రెడ్డి అని అన్నారు. అలాగే మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు . మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## టైలర్ ఏలే శంకర్‌దాస్‌కు కన్నీటి వీడ్కోలు

**తెలంగాణ టైలర్ అండ్ ఎంబ్రాయిడింగ్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీమ్**

**మహేశ్వరం, జూన్ 25(వార్త వేదిక సూర్య):** మహేశ్వరం గ్రామానికి చెందిన టైలర్ ఏలే శంకర్ దాస్, స్వర్గస్తులైనారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ టైలర్ అండ్ ఎంబ్రాయిడింగ్ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీమ్ . రాష్ట్ర ఉపాధ్యక్షులు మీర్ అకరమ్ అలీ . రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ షేక్ హాజీ బాబా . మహేశ్వరం గ్రామ టైలర్ కమిటీ అధ్యక్షులు తాళ్ల నాగలింగం . ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ . ప్రధాన కార్యదర్శి ఆయిళ్ల రఘు గౌడ్ . కార్యదర్శి ఆకుల మల్లేష్ . కోశాధికారి ముప్పారం శ్రీనివాస్ చారి . ఉప కోశాధికారి పడకంటి లక్ష్మయ్య . గ్రామ టైలర్ కమిటీ సభ్యులు. ఏరువా బాబు . మొహమ్మద్ ఉస్మాన్ . యాదయ్య . ఆకుల శివ . మునావత్ భాస్కర్ నాయక్ . తల్లోజి శ్రావణ్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనుల్లో

# ఇండ్లు,ఇండ్ల స్థలాలు కోల్పోకుండా చూడాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**రామన్నపేట, జూన్ 25(వార్తా వేదిక సూర్య):** కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వ పనుల పునర్నిర్మాణంలో ఇండ్లు, ఇంటి స్థలాలు కోల్పోకుండా పేదలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ధర్మారెడ్డిపల్లి కాల్వ భూ బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతురావుకు వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ ధర్మారెడ్డిపెల్లి కాలువ పునర్నిర్మాణ పనుల సందర్భంగా కొమ్మాయిగూడెం గ్రామంలో సుమారుగా 15 పేద కుటుంబాలకు చెందిన ఇండ్లు, ఇంటి స్థలాల మధ్యలో నుండి ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ పెట్టడంతో భూ బాధితులు భయాందోళనకు




గురితవుతున్నారని అన్నారు. గతంలో భూములు కోల్పోయిన రైతులకే ఇప్పటికీ కొంతమందికి డబ్బులు అందలేదని మళ్లీ కష్టపడి కట్టుకున్న ఇండ్లు, కొనుక్కున్న ఇంటి స్థలాలు పోతే పేదలు తీవ్రంగా నష్టపోతారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి వేరే ప్రత్యామ్నాయం చూపాలని లేనిపక్షంలో ఆందోళన చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, శానగొండ వెంకటేశ్వర్లు, తిరుపాల పాండు, జాల చంద్రయ్య,జాల జంగయ్య,బాలగోని గణేష్,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్, జాల భారతమ్మ,జాల జంగమ్మ,తిరుపాల యాదమ్మ, వీరమల్ల పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గ సాధనే మన లక్ష్యం

### రామన్నపేట అఖిలపక్ష నాయకుల డిమాండ్

**రామన్నపేట, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట రహదారి బంగ్లాలో బుధవారం జరిగినటువంటి అఖిలపక్ష నాయకుల రౌండ్ టేబుల్ తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు రెబ్బసు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రం తిరిగి పునరుద్ధరించాలని ,అదేవిధంగా రామన్నపేట ప్రభుత్వ హాస్పిటల్ వంద పడకల హాస్పిటల్ గా చేయాలని ఈ రెండు డిమాండ్ల మీద తెలంగాణ ఉద్యమ కమిటీ ఆధ్వర్యంలో వివిధ పార్టీ నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది, ఈ రౌండ్ సమావేశంలో అఖిలపక్ష నాయకులైన సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి , టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేష్ , తెలంగాణ ఉద్యమకారుల మైనారిటీ రాష్ట్ర కన్వీనర్ ఎస్ కె చాంద్, టిడిపి మండల కన్వీనర్ ఎండి ఫజల్, డిఎస్పి మండల అధ్యక్షులు నల్ల నరేందర్, బీఎస్పీ మండల నాయకులు గూని రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు శంకరయ్య , మాజీ యంపిటీసి సాల్వేరు అశోక్, తెలంగాణ ఉద్యమకారులు బొడ్డుపల్లి లింగయ్య,




గంగపురం యాదయ్య , పిఆర్పిస్ పార్టీ వరకాల గోపాల్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు శ్రీ రామోజీ నరసింహ చారి, వీరమల్ల ముత్తయ్య ,పెండెం రవీందర్, ఏఐటియుసి మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, టిఆర్ఎస్ మండల పట్టణ కార్యదర్శి మిర్యాల మల్లేష్, తెలంగాణ ఉద్యమకారులు గొలుసుల ప్రసాద్, డిఎస్పి మండల నాయకుల అశోక్, తెలంగాణ ఉద్యమకారులు ఇమామ్, టి ఎన్ ఎస్ ఎస్ నియోజవర్గం నాయకులు నకిరెగంటి గణేష్ తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు నోముల శంకర్, మండల పత్రికా విలేకరులు పాల్గొన్నారు..ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చించి రామన్నపేటని నియోజవర్గం గా ప్రకటించేంతవరకు ,100 పడకల హాస్పిటల్ అయ్యేంతవరకు విడతల వారిగా ఉద్యమకారణ ఉంటుదని ఈరౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయించారు, అఖిలపక్ష నాయకులు మరియు మండలంలోని మాజీ సర్పంచులు,మాజీ యంపిటిసిలు నియోజకవర్గ సాధన కోసం పోరాటంలో పాల్గొనాలనుకునే నాయకులకు, మేధావులకు, యువతకు, విద్యార్థులకు,అందరికి ఆహ్వానం పలుకుతూ జూలై ఒకటవ తేది మంగళవారం రోజున తిరిగి సమావేశం ఉంటుంది కావున అందరు పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేసారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి: సోమయ్య

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు బుధవారం మండల విద్యాశాఖ అధికారి తీపిరెడ్డి గోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం ఏలాంటి ఫీజుల వివరాలు ప్రదర్శించకుండా ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా విద్యార్థుల నుండి అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలు ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ



మొత్తం డబ్బులు తీసుకొని పాఠశాల బయట అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పాఠశాలపై విద్యాశాఖ అధికారులు అక్రమ అధిక ఫిజుల వసూళ్ల పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాలలో వారు వసూలు చేసే ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల విద్యార్హతలు తెలిపే నోటీసు బోర్డును ప్రదర్శించేటట్లు శ్రీ చైతన్యతో పాటు మున్సిపల్ కేంద్రంలో నడు స్తున్న అన్ని ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల దారుల సంఘాల సమాఖ్య పట్టణ నాయకులు చేతరాసి వెంకన్న జంగ నరేష్, పురుగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఆదివాసి గిరిజన ప్రజలు రాణించాలి

### ఎస్ఎస్టిసిఎఫ్ఎల్ మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్.

### తిరుమలగిరిలో పీఎం డిఎ జెజియుప గ్రామ సభ

**బొమ్మలరామారం,జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** ఆదివాసి గిరిజన తండా గ్రామాల ప్రజలు అన్ని రంగాల్లో రాణించి మెరుగైన ప్రగతిని సాధించాలని సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ మండల కోఆర్డినేటర్ ఎల్లబోయిన విశ్వనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని తిరుమలగిరి తాండలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు,భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జన జాతీ గౌరవ టేలో దర్తి ఆభా జన బాగీదారి అభియాన్, ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ ఆర్థిక అక్షరాస్యత కీసర కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆర్థిక సౌకర్యార్థం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాచే మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన బ్యాంకుల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుటుంబ ఆర్థిక ప్రణాళిక ద్వారా పొదుపు చేయడం అలవాటు చేసుకుంటే భవిష్యత్ అవసరాలు తీర్చుకొని, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. కుటుంబానికి సంబంధించిన ఆర్థిక ప్రణాళిక తయారు చేసుకోవడం, పొదుపు లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన బ్యాంకు ల్లోనే దాచు కోవాలని, ఆర్థిక క్రమశిక్షణతో క్రెడిట్ స్కోర్ పెంచుకోవాలన్నారు. రుణాలను బ్యాంకుల్లోనే తక్కువ వడ్డీకే పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు.

ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవన్ జ్యోతి, సుకన్య సమృద్ధి



యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ ఆర్థిక అభివృద్ధిలో గిరిజన గ్రామాలు కీలక పాత్ర పోషించి ఆర్థికంగా ఎదగాలన్నారు. సైబర్ మోసాల ద్వారా ఖాతాదారులు ఎక్కువగా నష్టపోతున్నారని సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వారు వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండలన్నారు. ప్రతి గిరిజన తండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజన సంక్షేమ దార్శనికత నుండి లక్ష్యాన్ని అధిగమించాలన్నారు. బ్యాంకుల అందించే సేవల పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన శాఖ అధికారి భాస్కర్, మండల పంచాయతీ అధికారి శ్రీమాలిని, పంచాయతీ కార్యదర్శి రవి , ఎస్ ఎస్ టి సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ ఈగ భాను, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, అంగన్వాడీ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భీమ లింగం కాల్వ ద్వారా సాగునీటిని విడుదల చేయాలి

**వలిగొండ, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** భీమలింగం కాల్వ ద్వారా నిలుపుదల చేసిన సాగునీరు విడుదల చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. బుధవారం బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల భువనగిరి ప్రధాన రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమలింగం కాల్వకు అడ్డుగా వలిగొండ పులిగిల్ల రోడ్డుకు ఉన్న కల్వర్టులను రోడ్డు నిర్మాసనంలో కూల్చి సాగునీటి కాల్వను ఆపివేసి అధికారుల నిర్లక్ష్యం వల్ల కాల్వ ఆయకట్టు రైతులకు వర్షాకాలం పంట ప్రారంభానికి నీటిని విడుదల చేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్థానిక శాసన సభ్యులు, జిల్లా అధికారులు తక్షణమే స్పందించి కల్వర్టులు పూర్తిచేసి సాగునీటిని విడుదల చేయాలని అన్నారు. అధికారులు ఈ నెల 30 వరకు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని, గడువు వరకు పూర్తిచేయని యెడల నీటిపారుదల కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు సి.ఎన్.రెడ్డి, ఏలే చంద్రశేఖర్, బోల్ల శ్రీనివాస్, బంగారపు లింగ స్వామి, కొప్పుల యాదిరెడ్డి, ఎలిమినేటి వెంకటేశం, రాచకొండ కృష్ణ, ఆనంద్, పుల్లయ్య, శ్రీనివాస్, రాములు, నరసింహ, మత్స్య గిరి, లోడే లింగస్వామి గౌడ్, దయాకర్, నాగరాజు, వెంకటేశం, పద్మా రెడ్డి, రామచంద్రం, రంజిత్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.








## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేయాలి

**వలిగొండ, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** హాస్టళ్లలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందజేయాలని మండల విద్యాధికారి భాస్కర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలో గల కస్తూరిబా బాలికల పాఠశాల, మాడల్ స్కూల్ వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని, నాణ్యమైన వంట సరుకులను వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దుర్గ, రహీమున్నీసా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కల్కురి అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**వలిగొండ, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** భవననిర్మాణ కార్మికుడు కల్కురి అంజయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని భవననిర్మాణ కార్మిక సంఘం మండల గౌరవ అధ్యక్షుడు తుర్కపల్లి సురేందర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్వర్తికి చెందిన భవనిర్మాణ కార్మికుడు



కల్కూరి అంజయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతిచెందడంతో భవనిర్మాణ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మృతదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మాట్లాడుతూ మృతుడు అంజయ్య గత 35 సంవత్సరాల నుండి భవననిర్మాణ కార్మికుడిగా పని చేసు కుంటూ, అనేక ప్రమాదాలకు గురయ్యారని, ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడని, ప్రభుత్వం అంజయ్య కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాదారపు మల్లేశం, సింగారం వెంకటేశం, ఉక్కుర్తి స్వామి, మొగిలిపాక ఎల్ల స్వామి, చేగూరి నగేష్, కలిమెర సుదర్శన్, ఉక్కుర్తి నాగయ్య, కల్కూరి బాలరాజు, పోలెపాక శంకర్, కాల్కురి శంకరయ్య, బొజ్జ కిష్టయ్య, చెమడాల నర్సింగ్,ఉక్కుర్తి శీను, గుర్రాల రాములు తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ బెంచీలు ఏర్పాటు

**భూదాన్‌పోచంపల్లి, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రెడ్డి సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ ఫారెస్ట్ ఆఫీసర్ బొక్క భూపాల్ రెడ్డి 82వ జన్మదిన సందర్భంగా పోచంపల్లి, శివారెడ్డి గూడెం, ఇంద్రియాల, రామలింగంపల్లి గ్రామాల్లో సిమెంట్ బెంచీలను బుధవారం ఏర్పాటు చేశారు. 50 మంది మహిళలకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో డిప్యూటీ తాసిల్దార్ నాగేశ్వరరావు, గ్రామాల్లో ప్రజాప్రతినిధులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్



నోముల మాధవరెడ్డి, ఆర్ ఐ సత్యనారాయణ రెడ్డి , నాయకులు చింతల రామకృష్ణ, పబ్బు యాదయ్య, భీమగోని నరసింహ, మొగిలిపాక శంకరయ్య, గంగాపురం మల్లేష్, బంధారపు శివ, బద్దం బాల్ రెడ్డి, బద్దం వెంకట్ రెడ్డి, కే తావత్ కొమరయ్య , ఇంద్రియాల గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి , శివారెడ్డి గూడెం గ్రామ కార్యదర్శి గూడూర్ రజిత, మాజీ ఉపసర్పంచ్ నారి రాజేందర్, రామలింగంపల్లి గ్రామ నాయకులు మైల శ్రీశైలం, మండల వెంకటయ్య, బంటు గణేష్, గంగాదేవి కొండల్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని ముషిపట్ల గ్రామానికి చెందిన బాసోజు సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.నిరుపేద కుటుంబానికి చెందిన గ్రామ యువకులు వాట్సాప్ గ్రూప్ గ్రూప్ ద్వారా 16,600 సేకరించి బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ యువకులు ఎరసానపల్లి సందీప్, సురేష్, నరేష్, సతీష్, శివ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.








## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ చెందిన బుషిపాక వినోద్(30) మంగళవారం నాడు అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన వినోద్ మృతదేహానికి బుధవారం నాడు కోక (బిక్షం –రేణుక) బి.ఆర్ .ఫౌండేషన్ ఛైర్మెన్ కోక బిక్షం బుధవారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా కె.బి.ఆర్ ఫౌండేషన్ .గ్రూప్ సభ్యులు అంకర్ల రమేష్ మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూ.. ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, స్థానికులు జిట్ట మహేందర్ , గడ్డం సోమ నర్సయ్యా, గడ్డం స్వామి, గడ్డం మల్లేశం, కందుకూరి మురళి, గడ్డం వెంకన్న, జిట్ట సాయికుమార్, కొంపల్లి నర్సింహ్మా,, జిట్ట మహేష్, గజ్జెల్లి యాదగిరి, సి.హెచ్. రాజేందర్ , నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

## విశ్రాంత ఆర్మీ అధికారి కృష్ణారెడ్డికి నివాళి


**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన విశ్రాంత ఆర్మీ కొప్పుల కృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.బుధవారం నాడు కృష్ణారెడ్డి దశ దిన కర్మను వారి స్వగ్రామంలోని ఓ తోటలో నిర్వహించారు. కృష్ణారెడ్డి చిత్రపటానికి వివిధ పార్టీ నాయకులు, మాజీ ప్రజప్రతినిధులు పూలమాలలు వేసి



నివాళులర్పించారు. అమెరికా శాన్ ఫ్రాన్సి స్కో కాలిఫోర్నియా కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో అంబాసిడర్ పని చేస్తున్న ఆయన కుమారుడు శ్రీకర్ రెడ్డి పనిచేస్తుండంతో బుధవారం కొండగడప గ్రామస్తులందరికీ విందు భోజనాలకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎర్రవెల్లి యాదయ్యా, లెంకల వేణు, అంబటి సోమయ్యా, కొంద సొంమల్లు, కన్నె బోయిన లింగం, అంబటి నర్సయ్యా, గాదగాని శ్రీను, తొంటయాదగిరి ఎర్రవెల్లి కిరణ్,, చిలుక రాములు ,ధోర్నం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను ఆత్మీయ సన్మానం చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
ఎస్సీ వర్గీకరణ పై మూడు దశబ్దాలుగా పోరాటాలు నిర్వహించి వర్గీకరణ సాధించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బుధవారం నాడు అడ్డగూడూరు




మండలం చౌళ్లరామారం గ్రామానికి అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించడానికి వచ్చిన సందర్భంగా మోత్కూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కూరెళ్ల శ్రీరాములు మాదిగ మండల నాయకులు మెంట నగేష్ మాదిగలు ఆత్మీయ సన్మానం చేశారు.

## బుషిపాక వినోద్‌కు నివాళులర్పించిన మాజీ కౌన్సిలర్ కళ్యాణ్ చక్రవర్తి

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మున్సిపాలిటీ ఇందిరానగర్ కాలనీకి చెందిన బుషిపాక వినోద్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం నాడు అకాల మృతి చెందారు. వినోద్ అకాల మృతి పట్ల మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి సంతాపం వ్యక్తం చేసి..



ఆయన బుధవారం నాడు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వినోద్ కుటుంబ సభ్యులకు రూ “5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ భవిష్యత్‌లో వినోద్ కుమార్తె చదువులకు తాను నిరంతరం అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గడ్డం రమేష్, గడ్డం లక్ష్మయ్యా,కందుకూరి నర్సింహ్మా,గడ్డం సోమ నర్సయ్యా,చిప్పలపల్లి రమేష్,కందుకూరి మురళీ,జంగ సైదులు తదితరులు పాల్గోన్నారు.





# గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

### పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), జూన్ 25 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువన గిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు చెంగోజు రామాచారి కాంగ్రెస్ పార్టీకి కొందరు రాజీనామా చేసి మాజీ డీసీసీబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి, జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, టిఆరేస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ టిఆరేస్వి ప్రధాన కార్యదర్శి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్ పంజాల రాజ గౌడ్ లోడి ప్రదీప్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు పన్నాల వెంకట్ రెడ్డి,ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ,నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ,మందుల పరశురాములు, బొల్లె పల్లి శశ్రీహర, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూత రాజు చంద్రయ్యా, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి,మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, ముద్దుల రాజు, మందుల అనిల్, మందుల గణేష్, కొలను మల్లారెడ్డి,పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపుబన్నీ, దాసరి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంతో ముందుకు సాగాలి

### యాదాద్రి భువనగిరి న్యాయమూర్తి మాధవిలత

**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
విద్యార్థులు చెడు మార్గాలలో వెళ్లకుండా సన్మార్గంతో ముందుకు సాగాలని యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయమూర్తి మాధవి లత అన్నారు. డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ సందర్భంగా మాదక ద్రవ్య నిషేధం – బాలల సంరక్షణ చట్టాలు జువైనల్ జస్టిస్ అంశాలపై బుధవారం నాడు మోత్కూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలను నేర్చుకునే బాల్యదశలో చెడు మార్గాలకు వెళ్లకూడదని విద్యార్థులకు సూచించారు. ఈ చెడు మార్గాలకు డ్రగ్స్ అలవాటు పడవద్దని విద్యార్థులతో ఇక్కడికి వచ్చిన అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. మదక ద్రవాలు నేటి సమాజంలో వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాదక ద్రవాలు చిన్నారులు యువతతో పాటు ప్రతి ఒక్కరు నిర్వీర్యం చేసే ప్రమాదం ఉందని దీని అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా మానసిక అధికారి డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అలవాటైతే మానవ ఆరోగ్యంపై పడుతుందని పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. సహాయనాయ న్యాయవాది ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నార్కో చట్టం పట్టిక అట్టి నేరాలు చేసిన వారికి శిక్షలు ఎలా పడతాయో అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ఇచ్చి తెలిపారు. పిహెచ్..సి అధికారి డాక్టర్ అమరావతి మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రజలు ఆరోగ్యానికి గురైతే ఏలాంటి సమస్యలు ఎదుర్కొంటారో పలు విషయాలను ఆమె తెలిపారు. మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు ఎక్సైజ్ సీఐ రవిచంద్ర రెడ్డి లు మాట్లాడుతూ సైబర్ నేరాలపై, చిన్నారులపై ఏలాంటి తప్పుడు పనులు చేస్తే ఏలాంటి శిక్షర్వులు అవుతారో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ ఐ.శారద ప్రొ. ఎస్సై నోయల్ రాజు, లీగల్ పెయిడ్ సంస్థ ప్రతినిధి కురిమేటి యాదయ్య లు పాల్గొన్నారు.




# సుధాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు (ఎం), జూన్ 25 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని తుక్కాపురం మదిరే పోసాణికుంట కు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ సుధాకర్ రెడ్డి ఇటీవలే ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకొని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ప్రధాన కార్య దర్శి కందడి అనంత రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల నాయకులు కట్టేకొల హన్మంత్ గౌడ్,నాగం లక్ష్మా రెడ్డి, తండ శ్రీశైలం గౌడ్, పోతగాని మల్లేశం గౌడ్,మరుపాక బిక్షమ్, మరుపాక సారయ్యా, నోముల వెంకటేష్,నోముల వెంకట్ రెడ్డి, బూరెడ్డి మల్లా రెడ్డి, సామ మహేందర్ రెడ్డి, సుడి తీర్మాల్ రెడ్డి, సుడి నర్సి రెడ్డి,సామ సత్తి రెడ్డి, దొంతర బోయిన భాస్కర్, రంగ స్వామి,తుమ్మల వీరా రెడ్డి,ఎద్దు వెంకటేష్,పాశం అనంత రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జులై 9 సమ్మెకు ఆశావర్కర్ల మద్దతు

**నాంపల్లి, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):**
ఈరోజు నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ గారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాంపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను నోటీసును అందజేయడం జరిగినది ఈ సందర్భంగా ప్రజానాట్యమడలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి అదేవిధంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ 2025 జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక ఉద్యోగ వర్గం జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్ అసోసియేషన్లు ఐ ఎన్ టి సి ఏ ఎన్ టి సి హెచ్ ఎం ఎస్ సిఐటియు టి యు సి ఐ ఐ ఎఫ్ టి యు బి ఆర్ టి యు టి సి ఐ ఎన్ పిలుపునిచ్చాయి

అన్ని రంగల కార్మికుల పాల్గొని జయప్రదం చేయాలి అని ఈ సమ్మెకు ప్రజలు ప్రజాతంత్ర వాదులు బాసటగా నిలబడి సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నాం కార్యక్రమంలో ఆశ వర్క్స యునియన్ మండల అధ్యక్షురాలు దేపవత్ కవిత, మండల నాయకురాల్లు లలిత, సునిత, కవిత, అనిత, విజయలక్ష్మి, శంకరమ్మ, నిలిమ, పద్మ, సైదమ్మ, చేన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు



# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలలో అవకాశం కల్పించాలి

### వి.ఆర్.ఏ.వారసుల సంఘం మండల అధ్యక్షుడు ఎల్లయ్య



**మోత్కూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్రంలో వీ ఆర్. ఏ, వీ.ఆర్.ఓ. వ్యవస్థ రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి గ్రామ పరిపాలన అధికారులుగా నియమిస్తున్న క్రమంలో వీఆర్ఏ వారసులకు జిపిఓ ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని వీఆర్ఏ వారసుల మండల అధ్యక్షుడు జక్కుల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో తమ తల్లిదండ్రులు వీఆర్ఏ హెూదాలో రవిని శాఖలో సేవలందించారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థలో పూర్తి అవగాహనతో వారసత్వం అవగాహనతో ఉన్నామన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో తమ కుటుంబాల సేవలను గుర్తించి తమ జి.పి.ఓ ఉద్యోగాలుగా అవకాశం కల్పించాలని ఎల్లయ్య కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బత్తిని మల్లేష్‌కు, కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేత

**ఆత్మకూరు (ఎం), జూన్ 25(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యం బారిన పడి కంటి చూపు కోల్పోయిన బత్తిని మల్లేష్ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించిన కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ యాస ఇంద్రారెడ్డి భాషబోయిన ఉప్పలయ్య లగ్గాని రమేష్ పల్లెర్ల సత్యనారాయణ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి యాస కవిత సోలిపురం అరుణ నాతి రాజు రంగ సత్యనారాయణ నాతి మల్లికార్జున్ ఎండి హైమద్ గట్టు విశాల్ పంజాల రాజు లోడి ప్రదీప్ నాతి సన్నీ తదితరులు పాల్గొన్నారు.






## గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జేష్ట మాస అమావాస్య ప్రత్యేక పూజలు



**చిట్యాల, జూన్ 25(వార్త వేదిక సూర్య):** చిట్యాల మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన గుండ్రాంపల్లి శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి అభిషేక అర్చన లు నిర్వహించారు దేవాలయ ప్రధాన అర్చకులు జయంత్ శర్మ మాట్లాడుతూ అతి ప్రాచీనమైన ఈ దేవాలయంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేక అర్చన నిర్వహిస్తున్నమని తెలిపారరు. ఈ కార్యక్రమానికి మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు వస్తున్నారని వారికి తగిన సదుపాయాలు కల్పించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారికి తెలిపారు.

## ప్రజలన్నీ గమనిస్తున్నారు

**త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారు**

**- నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి**

**చిట్యాల, జూన్ 25(వార్త వేదిక సూర్య):** చిన్నకాపర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ పై రాజకీయ కుట్రతోనే దౌర్జన్యం ఎలాంటి నోటీసులు లేకుండా భవనాలు నేటమట్టం చేయడం జరిగిందని అన్నారు.ఇదివరకే అనేకమార్లు అర్జీలు పెట్టినా అధికారులు స్పందించడం లేదని అని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే



అధికారులు భవనాలు నేలమట్టం చేశారు అని అన్నారు.రాజకీయ కోణంలోనే కుట్రలకు ఉసిగొల్పుతున్నారుస్థానికంగా మంచి పేరు ఉన్న శ్రీనివాస్ ను బదనాం చెయ్యడానికే ఈ చర్యలకు పాల్పడ్డారు. శ్రీనివాస్‌కి జరిగిన నష్టాన్ని భర్తీ చేయాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేస్తున్నాం. శ్రీనివాస్ కి నష్ట పరిహారం చెల్లించకపోతే కోర్టుకు వెళ్తాం అని హెచ్చరించారు. అధికార పార్టీ నాయకుల ఒత్తిడితోనే అధికారులు కాంగ్రెస్ పార్టీ ఏజెంట్లలాగ వ్యవహరిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు అన్నీ గమనిస్తున్నారు.
బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకే రాజకీయ కుట్రలు చేస్తున్నారు నకిరేకల్ నియోజకవర్గంలో ఆటవిక పాలన నడుస్తుంది ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో ప్రశ్నించినందుకు కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తిరుగుబాటు వస్తుందనే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలో కోసమే కాంగ్రెస్ నాయకుల నాటకాలు చేస్తున్నారని అన్నారు.

## వెలిమినేడులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకంచేసిన రైతన్నలు

**చిట్యాల, జూన్ 25(వార్త వేదిక సూర్య):**
వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పార్లమెంటు శాసనసభ్యులు




చామల కిరణ్ కుమార్ రెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ల చిత్ర పటాలకు రైతన్నలు ఘనంగా పాలాబిషేకం చేసి హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ, సామిడి మోహన్ రెడ్డి,రైతులు కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి, దేశబోయిన మల్లేష్,టేకుల అంజిరెడ్డి,మామిడి శ్రీ రాములు, మేడి స్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## కేతావత్ హన్నా నాయక్ మృతి బాధాకరం

**హన్నా నాయక్ మృతి పార్టీకి తీరని లోటు**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జూన్ 25(వార్త వేదికసూర్య):** చందంపేట మండలంలో నీ యలమలమంద గ్రామ పంచాయతీ పరిధిలోని చౌటుట్లకు చెందిన కేతావత్ హన్నా నాయక్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం హన్నా నాయక్ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్నా నాయక్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు హన్నా నాయక్ మృతి పట్ల ప్రగాఢ



సానుభూతి తెలిపారు హన్నా నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట సర్పంచుల మాజీ రాష్ట్ర కార్యదర్శి జర్పుల లోక్య నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ శంకర్ నాయక్ మాజీ సర్పంచ్ కేతావత్ నెహ్రూ, కేతావత్ రమేష్ నాయక్, రమావత్ తులిసీరం, వడత్య బాలు,వెంకటేష్,నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాజకీయ జోక్యం లేకుండా అర్హులకు అందించాలి..

**అధికార పార్టీ నాయకుల జోక్యంతో అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందని ద్రాక్షల మారాయి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం..**

**నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను రాజకీయ జోక్యం లేకుండా , అర్హులైన లబ్ధిదారులకే మంజూరు చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను, అధికార పార్టీ నాయకుల జోక్యంతో అర్హులైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందని ద్రాక్షల మారాయని ఆరోపించారు . అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా అధికారుల పర్యవేక్షణలో సంక్షేమ పథకాలను అందించాలని డిమాండ్ చేశారు . రేషన్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులన మంజూరు చేయాలని కోరారు. నిరుద్యోగుల కు స్వయం ఉపాధి కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం లో అధికార పార్టీ నాయకులు తమకు అనుకూలంగా ఉన్న వారికి అందించేందుకు



చేస్తున్న ప్రయత్నాలను అధికారులు తీపి కొట్టి, స్వసక్తిగా ఎదిగేందుకు ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల రెండు లక్షల లోపు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రుణమాఫీ చేయకుండా కాలయాపన చేయడం దారుణమని మండిపడ్డారు. 2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడుస్తున్న గ్రామాలలో ప్రజలకు అవసరమైన వసతులు లేక అవస్థలు పడుతున్నారని అన్నారు . స్పెషల్ అధికారుల పాలనలో ప్రజా సమస్యలు గ్రామాలలో తీవ్రంగా పెరిగిపో యాయని పేర్కొన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను, వేముల లింగస్వామి , శివర్ల వీరమల్లు , యాట యాదయ్య, పగడాల కాంతయ్య , కొంక రాజయ్య, దొండ వెంకన్న , తదితరులున్నారు.

## ఆడపిల్లల యొక్క సాధికారితపై అవగాహన కార్యక్రమం

**నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య):**
యం, జె పి టి బి సి డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్ పాఠశాల దుబ్బతండ లో , కలెక్టర్ సమక్షంలో, డి డబ్ల్యు ఓ నల్గొండ కృష్ణవేణి మరియు సీడీపీఓ మిర్యాలగూడ మమత ఆధ్వర్యంలో బాలికలకు “ఆడపిల్లల యొక్క సాధికారిత” (గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్) పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, విద్య యొక్క ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యల గురించి ,బాల్య వివాహాల నివారణ మొదలగు అంశాలపైన అవగాహన కల్పించారు. ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు,అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని,ఆ విధంగా కాకుండా సరయిన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి ,వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని వివరించడం జరిగింది. బాలికలకు సేఫ్ టచ్ మరియు అన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించి, పిల్లలు మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా



చదువుకొని ఉన్నతమైన ఉద్యోగాలు పొంది, వారి యొక్క లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ.. బాలికల యొక్క వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, అదేవిధంగా సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐ సి పి ఎస్ వెంకన్న మాట్లాడుతూ.. బాలికలకు బాల్య వివాహాల పైన అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ నంబర్స్ (1098) గురించి,





పిల్లల పైన లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం (పోక్సో యాక్ట్) గురించి,మాదక ద్రవ్యాల నివారణ పైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రెషరీ ఆఫీసర్ చరిత, ఎంఈఓ బాలు, సరస్వతి (ఎడ్యుకేషన్ ఆఫీసర్) డాక్టర్. రవి కుమార్, ఆలగడప పి హెచ్ సి డాక్టర్ మొయిద్ ,రూప, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ - వాణి, నజీమా బేగం మొహ్మద్ ,పద్మ, లీలా కుమారి, నాగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి ,ఇతర ఉపాధ్యాయులు,డిసిపిఓ-గణేష్,ఐసిపిఎస్-వెంకన్న , రమణి,ఆశ్రీత ఎన్జిఓ-కవిత,చిన రాయుడు,బ్లాక్ కో ఆర్డినేటర్-కవిత,అంగన్వాడి టీచర్స్ సక్కు, భవాని యం, జె పి టి బి సి డబ్ల్యు ఆర్ ఇ ఐ ఎస్ పాఠశాల బాలికలు ,తదితరులు మొదలగువారు పాల్గొన్నారు.

## నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి 6 కిలోల కణితి తొలగింపు**

**శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి .**

**నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య):**
ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన



అనంతరం ఆమె కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకు ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30ఐ30 సెంటిమీటర్లు కలిగిన కణితిని తొలగించారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత, డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ ,డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేత లు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణతిని తొలగించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అదునాతన వైద్య పరికరాలు ,వైద్య సదుపాయాలు, డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించగలుగుతున్నామని, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.

## అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**యువత మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పనిచేయాలి**

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య):**
అంతర్జాతీయ యాంటీ డ్రగ్ అవగాహన వారోత్సవాలలో భాగంగా నల్గొండ పట్టణంలోని చిన్న వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్‌లో మాదక ద్రవ్యాలకు యువత బానిసై జీవితాలను కోల్పోతున్న తరుణంలో మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని, డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా మరియు విని యోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు. నిషేధిత డ్రగ్స్ వాడకం వలన అనేక నేరాలకు పాల్పడుతూ కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని పేర్కొన్నారు.





డ్రగ్స్ రహిత సమాజం కోసం యువత యాంటీ డ్రగ్ సోల్జర్‌గా పని చేయాలని పిలుపునిచ్చారు. నిషేధిత మత్తుపదార్థాల వాడకం అనేది సమాజానికి పట్టిన చీడపురుగు వంటిదని, డ్రగ్స్ వినియోగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలని, తెలిసీ తెలియక మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని, యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలతో పాటు సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు. యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు మరియు ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్ డి పి ఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని కోరారు.అనంతరం నేను మాదక ద్రవ్యాల నిరోధకపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్సై సైదులు, వివిధ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలి

**నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య):** విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యార్థులకు చెప్పారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ముకుందాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో వివిధ అంశాలపై మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని వృద్ధిలోకి రావాలని, అందుకోసం విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కృషి



చేయాలని అన్నారు. పాఠశాల పరిశుభ్రతను, ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.కాగా ఈ పాఠశాలను బీడీఎల్ సామాజిక బాధ్యత కింద నిర్మించిన విషయం తెలిసిందే. జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణంతో పాటు, గదులు, పరిసరాలు, సౌకర్యాలను పరిశీలించారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది అదనపు గదులు కావాలని ఇది వరకే కోరిన విషయం తెలిసిందే. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, డిఈఓ బిక్షపతి , తహసిల్దార్,






# అమెజాన్ కంపనినీ సందర్శించిన ఐఎన్టీయుసి కార్మిక శాఖ అధ్యక్షులు

మహేశ్వరం, జూన్ 25(వార్త వేదిక సూర్య): మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం, బేగరి కంచ గ్రామంలో అమెజాన్ కంపనీలో భూములు కోల్పోయిన కుటుంబాల నిరుద్యోగ, యువతీ, యువకులకు, అమెజాన్ కంపనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అమెజాన్ కంపనీ యాజమాన్యానికి మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులు నడికూడ శివ,వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కంపెనీ ఎచ్ ఆర్ స్పందించి రెండు రోజుల్లో ఉద్యోగ నియామకాలు చెపడుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువతీ, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేద గుడిసెల వాసుల సమస్యలను
# కలెక్టర్‌గారి దృష్టికి తీసుకెళ్తాను

**- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**


ఎల్ బి నగర్, జూన్ 25(వార్త వేదిక సూర్య): హయత్ నగర్ డివిజన్ పరిధిలోని రేడియో స్టేషన్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో గత కొన్ని రోజుల క్రితం అధికారులుగుడిసెలు తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గుడిసె వాసులు బుధవారం ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి తమ గోడు విన్నపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలంతా ఎక్కడ ఉండలాని అన్నారు. దాదాపు 200 మంది కుటుంబాలు అక్కడ జీవనం సాగిస్తు న్నారు. మాకు నిలవనిడ లేకుండా పోయింది. వచ్చే వినాయక చవితి నేపథ్యంలో మేము ఎన్నో సంవత్సరాలుగా వినాయక విగ్రహాలు చేసుకుంటూ జీవనం



సాగిస్తున్నాము అని అన్నారు. కావున మాకు ప్రత్యన్మయం చూపాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మీ యొక్క సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యకుడుని సన్మానించిన శివరాత్రి మత్స్యగిరి

మోటకొండూరు, జూన్ 25 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు




జక్కిడి శివ చరణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన యూత్ కాంగ్రెస్ మోటకొండూరు మండల ఉప అధ్యక్షుడు శివరాత్రి మత్స్యగిరి .ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై మట్టి కుప్పలు...

## వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

మోత్కూరు, జూన్ 25 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపల్ పరిధిలోని భువనగిరి రోడ్డు బి.ఎస్.ఎస్.ఎన్. కార్యాలయం వద్ద రోడ్డుపై గుంతలు ఏర్పడ్డయని గుంతలు పూడ్చుడానికి మున్సిపల్ అధికారులు





కుప్పలు కుప్పలుగా గుంతలలో మట్టి పోయించడంతో ద్విచక్ర వాహన దారులు రాత్రి వేళలో మట్టి కుప్పలు కార్యాలయం వద్దకు రాగానే వెలుతురు కనబడకపోవడంతో మట్టికుప్పలలో వాహనదారులు క్రిందపడుతు న్నారు. రోడ్డుపై గుంతలు పూడ్చుడం మంచిదే గాని కుప్పలు కుప్పలుగా పోసి వదిలేయడం పట్ల మున్సిపల్ అధికారుల తీరుపై వాహనదారులు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు రోడ్డుపై మట్టి కుప్పలను గుంతలలో పూడ్చి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.





# ప్రజాకళలకు మెట్టినిల్లు చౌటుప్పల్

**- పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు**

చౌటుప్పల్, జూన్ 25 (వార్త వేదిక సూర్య): కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం ప్రజా కళలకు మెట్టినిల్లు చౌటుప్పల్ మండలంఅని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు ప్రజానాట్యమండలి చౌటుప్పల్ మండలం గౌరవ అధ్యక్షులు గోశిక కరుణాకర్లుఅన్నారు. బుధవారంరోజున చౌటుప్పల్ మండలంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5000 రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ లేనియెడల జులై ఆఖరి మాసంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి,సిఐటియు సీనియర్ నాయకులు ఎండి పాషా, నందీశ్వర్ రైతు సంఘం నాయకులు బొడ్డు అంజిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గంగాదేవి సైదులు పాల్గొన్నారు. మహాసభ అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్.కె మదర్ పబ్బతి పుల్లయ్య ఉపాధ్యక్షులుగా మాంద్ర లింగస్వామి,ఎండి హమీద్, తిరుమలేష్, సహాయ కార్యదర్శులుగా బిక్షపతి, బూడిద లింగస్వామి నక్క లింగస్వామి. కమిటీ సభ్యులుగా, గిరి సార్,మీసాల లింగస్వామి, పబ్బు వంశీ, శ్రీను, చీమ కళ్ళ శ్రీను చెక్క శీను ఎన్నుకోవడం జరిగింది.

# 700 సర్వే నెంబర్లు పట్టా ఇచ్చిన వారికి ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

చౌటుప్పల్, జూన్ 25 (వార్త వేదిక సూర్య): గత కాంగ్రెస్ ప్రభుత్వం వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు 2005లో 700 సర్వే నెంబర్లు 105 మందికి ఇండ్ల పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. సిపిఐ ఎం పోరాట ఫలితంగా పట్టాలు పొందిన లబ్ధిదారులకు అదే స్థలంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు . తెలంగాణ వస్తే నీళ్లు నిధులు ఉద్యోగాలు ఇండ్లు వస్తాయని కోటి ఆశలతో తెలంగాణను గెలిపిస్తే 10 సంవత్సరాలలో నిరుపేద కుటుంబాలకు నిరాశ మిగిలింది తెలంగాణను నమ్మిన ప్రజలే ఓట్లతో బుద్ధి చెప్పి కాంగ్రెస్కు గెలిపించిన సంవత్సరం నర గడుస్తున్నా అరకూర నిధులు కేటాయిస్తూ ప్రజలు నిరాశతో ఉన్నా ఎన్నికల ముందు 6 గ్యారంటీలు అమలు చేస్తా అని ప్రజలకు హామీ ఇచ్చి మొండి చేయి చూపించారు ప్రజలు పోరాటాల ద్వారానే ఇంటి జాగాను ఇల్లు నిర్మించుకోవడంలో నిర్మించుకోవడం సాధ్యమైతుందని అన్నారు గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మార్వో అధికారులు స్పందించి ఆ స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఇప్పటికైనా అక్కడ భూమిని సదుచేసి పది లక్షల ఖర్చుతో ఇంటి నిర్మించాలని ఒక కాలనీ గా నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యేను మరియు అధికారులను కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ



కార్యవర్గ సభ్యులు బందెల ఎల్లయ్య కల్లూరి నాగమణి కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్ వల్దాస్ అంజయ్య బోడ శంకర్ నరాల నరసింహ దాల్ యాదగిరి వెంకటేశం చంద్రశేఖర్ మాదాసు మంజుల కళమ్మ నాగమణి కృష్ణవేణి లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

చౌటుప్పల్, జూన్ 25 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య అసోసియేషన్ ఆధ్వర్యం లో బుధవారం రోజున అమావాస్య సందర్భంగా బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచి కంటి భాస్కర్ గుప్తా హాజరై తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు మంచి కంటి భాస్కర్ గుప్త మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం ఆర్యవైశ్యులందరూ కలసి ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య అసోసియేషన్ అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త నాంపల్లి శ్రీనివాస్ తడకమళ్ళ శ్రీనివాస్ రామిశెట్టి ప్రభాకర్ దాచేపల్లి శ్రీనివాస్ రామ్ శెట్టి ప్రభాకర్ దాచేపల్లి రాజు దాచేపల్లి విజయ్ ఊర కృష్ణమూర్తి కామ్ శెట్టి వెంకటేశ్వర్లు శోభన్ బాబు నీలా రమేష్ చెరుకు అశోక్ తాడిశెట్టి వెంకటేశ్వర్లు వెంకటయ్య కటకం ప్రశాంత్ వెంకన్న రవి జువెలరీ సముద్రాల సత్యనారాయణ చంద్రయ్య వెంకటేష్, సీతారాములు, శీను అశోక్ భాస్కర్ విజయ్ సత్యనారాయణ రాంబాబు దాచేపల్లి రావు డే పెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## పార్క్ అభివృద్ధి చేయాలని
# ఎమ్మెల్యేకు వినతి

**పార్క్ స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

చౌటుప్పల్, జూన్ 25 (వార్త వేదిక సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14వ వార్డులో ఉన్న పార్క్ ను హెచ్ఎండిఏ నిధులతో అభివృద్ధి చేయాలని కోరుతూ స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14 వ వార్డులో పార్క్ డెవలప్మెంట్ కోసం హెచ్ఎండిఏ కమిషనర్ కు లెటర్ ఇచ్చారు. దీంతో హెచ్ఎండిఏ అధికారులు బుధవారం పార్క్ స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లుగా మాజీ కౌన్సిలర్ విజయ సతీష్ గౌడ్ తెలిపారు.

## జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు
# ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

**- అదనపు ఎస్పీ రమేష్**

నల్లగొండ,జూన్ 25(వార్త వేదిక సూర్య): జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని అదనపు ఎస్పీ రమేష్ పిలుపునిచ్చారు. 2025- 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.

ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు.

బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై



మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు ,మండల స్థాయి నుంచి ఎంపికైన 45



మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# మహావతార్ నరసింహ నుంచి ఫస్ట్ సింగిల్

భారతీయ సినిమా రంగాన్ని పాన్ ఇండియా స్థాయిలో అదరగొడుతున్న హొంబలే ఫిల్మ్స్, భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించే ఈ సంస్థ, ఇప్పుడు క్లీమ్ ప్రొడక్షన్స్‌తో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్



అనే గొప్ప ప్రాజెక్ట్‌ను ప్రారంభించనుంది. ఇది భారతీయ పురాణాలను ఆధారంగా చేసుకుని లార్డ్ విష్ణు దశావతారాలను కట్టింగ్ ఎడ్జ్ యానిమేషన్, గొప్ప స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ స్కేల్‌లో రీఇమాజిన్ చేయనుంది. మహావతార్ యూనివర్స్ 12 సంవత్సరాల ప్లానింగ్ తో ప్రారంభమవుతుంది. ఈ పయనం మొదటి అడుగు మహావతార్ నరసింహ రూపంలో, జూలై 25, 2025న 3డి ఫార్మాట్‌లో, భారతదేశంలోని ఐదు ప్రధాన భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కుమార్, నిర్మాతలు శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ వైరల్ గా మారి మేకర్స్ విజన్‌పై అంచనాలను పెంచింది. ఈ యూనివర్స్ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లో నరసింహ, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులా నంద, 2035లో మహావతార్ కల్కి – పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి – పార్ట్ 2 చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

# పోలీస్ వారి హెచ్చరిక టీజర్ ఆవిష్కరించిన సుధీర్ బాబు

అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంలో రూపొందిన " పోలీస్ వారి



హెచ్చరిక" టీజర్‌ను తన కార్యాలయంలో సుధీర్ బాబు ఆవిష్కరించారు. ఈ చిత్రానికి కిషన్ సాగర్, నళినీ కాంత్ సినిమాటోగ్రాఫర్స్ గా పనిచేయగా గజ్వేల్ వేణు ఈ చిత్రానికి సంగీతాన్ని అందించారు. శివ శర్వాణి ఈ చిత్రానికి ఎడిటింగ్ వర్క్ చేశారు. కాగా నేడు నవ దళపతి సుధీర్ బాబు చేతుల మీదగా ఈ చిత్ర టీజర్ విడుదల కావడం జరిగింది.

ఈ సందర్భంగా నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ... "దర్శకుడు బాబ్జీ మా మామగారైన సూపర్ స్టార్ కృష్ణ గారికి బాగా దగ్గరివాడు. దేశ వ్యాప్తంగా ఉన్న కృష్ణ గారి అభిమానులందరికీ సుపరిచితుడు. అటువంటి బాబ్జీ దర్శకత్వం లో రూపొందిన ఈ చిత్రం టీజర్ ను నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నాకు సంతోషాన్ని కలిగిస్తుంది. టీజర్ అంటే రక రకాల వ్యాపకాలతో, రకరకాల మూడ్స్ తో ఉండే ప్రేక్షకులనుచిటిక వేసి మనవైపుకు తిప్పుకునే అస్త్రం. "పోలీస్ వారి హెచ్చరిక" అలా ఒక అస్త్రంలా ఆకర్షణీయంగా, రిచ్ గా ఉంది" అన్నారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ... "నేను ఏ సినిమా చేసినా ఆ సినిమా తాలూకు ఏదో ఒక కార్యక్రమాన్ని కృష్ణ చేతుల మీదుగా జరుపుకునే వాడిని, ప్రస్తుతం కృష్ణ గారు భౌతికంగా మన మధ్య లేకపోవడం తో ఈ సినిమా కు సంబంధించిన ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేతుల మీదుగా జరుపుకోలేక పోయాననే లోటు ఇలా సుధీర్ బాబు గారు ఈ టీజర్ ను విడుదల చేయడం తో తీరిందని" అన్నారు.

# 'కన్నప్ప'లో ప్రభాస్, విష్ణు పాత్రల సంభాషణలు హైలెట్ : శివ బాలాజీ

**డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' జూన్ 27న విడుదల కాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మాణంలో ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, ట్రైలర్‌లు ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్న క్రమంలో బుధవారం నాడు శివ బాలాజీ మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..**

'కన్నప్ప' కోసం చర్చలు జరుగుతూ ఉన్నాయి. ఆ టైంలో నాకు పాత్ర ఎందుకు ఇవ్వలేదు అని విష్ణుని మోహన్ బాబు గారు అడిగారు. శివ బాలాజీ చేసే పాత్ర ఇందులో కనిపించలేదు అని విష్ణు అన్నారు. లేదు లేదు శివ బాలాజీ కచ్చితంగా ఉండాలి అని మోహన్ బాబు గారు అన్నారు. దీంతో ఆ తరువాత కొన్ని రోజులకు మహదేవశాస్త్రి కొడుకు పాత్రకు నేను అయితే బాగుంటుందని అనుకున్నారు. అలా కన్నప్ప చిత్రంలోకి వచ్చేశాను.'కన్నప్ప' చిత్రంలో నా పాత్ర నిడివి, ప్రాముఖ్యత కాస్త తక్కువగానే ఉంటుంది. కానీ ఓ గొప్ప చిత్రం, ప్యాన్ ఇండియన్ చిత్రంలో భాగం అవ్వాలనే ఉద్దేశంతో ఇంకేమీ ఆలోచించలేదు. న్యూజిలాండ్‌లో మొత్తం రెండు నెలలు ఉన్నాను. మోహన్ బాబు గారు షూటింగ్ చేసినన్ని రోజులు నేను కూడా షూట్ చేశాను. ప్రస్తుతం మంచి కథలు వస్తేనే చేస్తున్నాను. నచ్చకపోతే దర్శక, నిర్మాతల మొహం మీదే చెబుతున్నాను. డబ్బుల కోసం సినిమాలు చేయాలని అనుకోవడం లేదు. నేను చేసిన 'రెక్కీ' మూవీకి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'సింధూరం' అనే మరో మూవీని చేశాను. ఇప్పుడు 'రెక్కీ 2' ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. 'కన్నప్ప' సినిమాను నేను చూశాను. అద్భుతంగా వచ్చింది. మరీ ముఖ్యంగా సెకండాఫ్‌లో ప్రభాస్ ఎంట్రీ తరువాత రేంజ్ మారుతుంది. ప్రభాస్, విష్ణు పాత్రల మధ్య వచ్చే సంభాషణలు అద్భుతంగా అనిపిస్తాయి. మోహన్‌లాల్ ఎంట్రీ అందరికీ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. అక్షయ్ కుమార్ క్యారెక్టర్ సర్ ప్రైజింగ్‌గా అనిపిస్తుంది.

మోహన్ బాబు గారు ఆన్ స్క్రీన్ వేరుగా ఉంటారు.. ఆఫ్ స్క్రీన్ వేరుగా ఉంటారు. విష్ణుతో 'మా' నుంచి పరిచయం. 'మా'కు పని చేస్తున్నప్పుడే మా ఇద్దరి మధ్య మంచి బంధం ఏర్పడింది. అలా ఫ్యామిలీ



ఫ్రెండ్స్ అయ్యాం. మోహన్ బాబు గారికి దగ్గరవ్వడం కష్టం.. దగ్గరైతే అలా ప్రేమతో కట్టి పడేస్తారు.

కెరీర్ ప్రారంభంలో వరుసగా మూడు ఫ్లాపులు వచ్చాయి. నా మొదటి హిట్ ఆర్య. నేను ప్రారంభంలోనే ఎత్తుపల్లాలు చూశాను. ఇప్పుడు నేను ఏ విషయాన్ని కూడా అంతగా పట్టించుకోను. నేను ఎవ్వరి నుంచి ఏమీ ఆశించను. అసలు ఈ పాత్రను మోహన్ బాబు గారు చేయమని అన్నప్పుడు చాలా ఆలోచించాను. మరీ సైడ్‌కి అలా నిలబడే పాత్రను ఎలా చేయాలి? అని విష్ణుని అడిగాను. అది నీ ఇష్టం అని విష్ణు అన్నారు. మా ఆవిడ మధు కూడా అలానే అన్నారు. సరే అని ఒప్పేసుకున్నాను. కానీ ఈ చిత్రంలో, ఆ పాత్రను పోషించకపోతే చాలా మిస్ అయ్యేవాడ్ని. ఇప్పుడు నాకు ఆ పాత్ర గొప్పదనం అర్థమైంది.

# కానిస్టేబుల్ కనకం ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రాజెక్ట్

వర్ష బొల్లమ్మ టైటిల్ రోల్ లో నటించిన వెబ్ సిరీస్ 'కానిస్టేబుల్ కనకం'. ప్రశాంత్ కుమార్ దిమ్మల దర్శకత్వంలో కోవెలమూడి సత్య సాయిబాబా, వేటూరి హేమంత్ కుమార్ నిర్మించారు. రాజీవ్ కనకాల, మేఘ లేఖ, రమణ భార్గవ్ కీలక పాత్రలు పోషించారు. తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్ కి సంబధించి ఒక ముఖ్యమైన ప్రెస్ మీట్ నిర్వహించారు. దర్శకుడు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. కానిస్టేబుల్ కనకం వెబ్ సిరీస్ ని అందరం చాలా కష్టపడి చేశాం. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఒక మంచి సందర్భంలో మిమ్మల్ని అందరిని కలవాలి అనుకున్నాం. కానీ ఇలాంటి సిచువేషన్ వస్తుందని మేము ఊహించలేదు. ఈ మధ్యకాలంలో ఇదే కథతో వేరే ఓటీటీ సంస్థ నిర్మించిన ఒక ట్రైలర్ బయటకు వచ్చింది. అది చూసి మేము షాక్ అయ్యాము. న్యాయస్థానాన్ని ఆశ్రయించాము. కోర్టులో కేసు నడుస్తోంది. నిజానికి ఇలాంటి పరిస్థితి వస్తుందని మేము ఊహించలేదు.

చాలా బాధగా ఉంది. ఒక దర్శక, రచయితగా కథని ఎంతో మందికి చెప్తాను. ఈ క్రమంలో ఒక సంస్థకి కథ చెప్పడం జరిగింది. అన్ని మెయిల్స్ రూపంలో వాళ్లకి పంపడం జరిగింది. కొంత వర్క్ అయిన తర్వాత వాళ్లు వద్దనుకున్నారు. తర్వాత నేను మరో ప్రయత్నం చేసుకున్నాను. అలా ఈటీవీ విన్ లోకి వచ్చాను. ఇక్కడ ప్రాజెక్టు సెట్స్ పైకి తీసుకెళ్లాం. ఇలా ఇప్పుడు అదే కథతో ఆ సంస్థ నుంచి సిరీస్



ట్రైలర్ కనిపిస్తుంది. మా దగ్గర అన్ని ఆధారాలు వున్నాయి. ఈ విషయంలో మేము న్యాయ పోరాటం చేస్తున్నాం' అన్నారు.



# 'డొక్కా సీతమ్మ' లాంటి సినిమాలు విజయాన్ని సాధించాలి

మురళీ మోహన్, ఆమని ప్రధాన పాత్రధారులుగా ఉషారాణి మూవీస్ బ్యానర్ మీద వల్లూరి రాంబాబు , మట్టా శ్రీనివాస్ నిర్మాతలుగా టి.వి. రవి నారాయణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ'. ఈ చిత్రానికి రాహుల్ శ్రీవాత్సవ్ కెమెరామెన్‌గా పని చేశారు. కార్తిక్ కోడకండ్ల సంగీతాన్ని అందించారు. ఎం. రవి కుమార్ ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. గతంలో రిలీజ్ చేసిన మూవీ టైటిల్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక తాజాగా మురళీ మోహన్ బర్త్ డే సందర్భంగా ఈ చిత్రం నుంచి స్పెషల్ పోస్టర్‌ను, గ్లింప్స్ నీ రిలీజ్ చేశారు. ఈ క్రమంలో నిర్వహించిన కార్యక్రమంలో.. మురళీ మోహన్ మాట్లాడుతూ .. 'నా పుట్టిన రోజుని ఎప్పుడూ కూడా ఆశ్రమాల్లో చేసుకుంటూ ఉంటాను. దివ్యాంగులు, వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాల్లో సెలెబ్రేట్ చేసుకుంటూ ఉంటాను. ఈ రోజు కూడా అంధుల ఆశ్రమానికి వెళ్లాల్సి ఉంది. కానీ ఓ అరగంట వచ్చి వెళ్లండని 'డొక్కా సీతమ్మ' టీం పిలిచింది. అందుకే ఇలా వచ్చాను. చిన్న నిర్మాతలే అయినా నా బర్త్ డేను ఇలా సెలెబ్రేట్ చేస్తున్నందుకు థాంక్స్. రేలంగితో నా అనుబంధం మరువలేనిది. రామ సత్యనారాయణ ఎంతో మంది నిర్మాతలకు అండగా నిలుస్తుంటారు. డొక్కా సీతమ్మ మీద సినిమా తీయాలని చాలా మంది అనుకున్నారు. కాటన్ దొర సైతం డొక్కా సీతమ్మని పొగిడారు. సన్మానం చేస్తామని లండన్‌కు రమ్మని పిలిస్తే సైతం డొక్కా సీతమ్మ వెళ్లలేదు. 'నేను అక్కడికి వస్తే ఇక్కడ వారి ఆకలి ఎవరు తీరుస్తారు?' అని డొక్కా సీతమ్మ నిరాకరించారు. అలాంటి ఓ గొప్ప మనిషి మీద సినిమాను తీస్తుండటం ఆనందంగా ఉంది. ఇప్పుడు అంతా కమర్షియల్‌గా మారింది. అలాంటి టైంలో రాంబాబు, రవి నారాయణ ముందుకు వచ్చారు. ఇలాంటి చిత్రాలు పెద్ద విజయాన్ని సాధించాలి' అని అన్నారు.

# వర్జిన్ బాయ్స్ సాంగ్ లాంచ్

రాజ్ గురు బ్యానర్ పై రాజా దారపునేని నిర్మాతగా దయానంద్ గడ్డం రచనా దర్శకత్వంలో జూన్ 11వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం వర్జిన్ బాయ్స్. ఈ చిత్రంలో మిత్ర శర్మ, గీతానంద్, శ్రీహాన్, జెన్నీఫర్ ఇమాన్యుల్, రోనిత్, అన్షుల ముఖ్య పాత్రలు పోషించనున్నారు. స్మరణ్ సాయి సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రానికి వెంకట్ ప్రసాద్ సినిమాటోగ్రాఫర్ గా పని చేయగా జేడీ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. బబ్లు, కౌశల్ మంద, ఆర్జె సూర్య, సుజిత్ కుమార్, కేదార్ శంకర్, ఆర్జె శరన్, శీతల్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. నేడు ఈ చిత్రం నుండి విడుదలైన దం దిగా దం పాటకు ప్రణవ్ చాగంటి లిరిక్స్ అందించగా యాసిర్ నిసర్ తన స్వరాన్ని అందించారు. మార్తాండ్ కె వెంకటేష్ చిత్రానికి ఎడిటింగ్ పనిచేశారు. ఆదిత్య మ్యూజిక్ ద్వారా ఈ చిత్ర పాటలు మార్కెట్లోకి విడుదలయ్యాయి.

ఈ సందర్భంగా వర్జిన్ చిత్ర నిర్మాత రాజా దారపనేని మాట్లాడుతూ... ఇప్పటికే వర్జిన్ బాయ్స్ చిత్రం నుండి టీజర్ ఇంకా ఒక పాటకు మంచి స్పందన లభించింది. సినిమా యూత్ ఫుల్ గా ఉండబోతుంది. ఇప్పటికే ఈ చిత్రాన్ని చూసిన సెన్సార్ సభ్యులు ఈ చిత్రాన్ని ఎన్నో ప్రశంసలతో కొనియాడారు. ఆడవారు కూడా చిత్రాన్ని ప్రశంసించడం ప్రత్యేకంగా కనిపించింది. చిత్రంలో ఎంటర్టైన్మెంట్ తో పాటు మంచి లవ్ స్టోరీ కూడా ఉంటుంది. చిత్రానికి సెన్సార్ నుండి ఏ సర్టిఫికెట్ వచ్చింది. చిత్రాన్ని నైజంలో ఏషియన్ సునీల్ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. జులై 11వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది" అన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**